# కల్లు గీత వృత్తిని రక్షించండి !

# కల్లుగీత వృత్తిలో ఉపాధిని గ్యారంటీ చేయండి !!

## - సిపియం

సోదరీ సోదరులారా !

### హామీల అమలేది?

ప్రపంచీకరణ నేపథ్యంలో కల్లుగీత వృత్తి విదేశీ మద్యం, ప్రభుత్వ ఎక్సైజ్‌పాలసీ వలన ధ్వంసం అవుతున్నది. గీత వృత్తిలలో ఉపాధి పోయి కార్మికులు రోడ్డున పడుతున్నారు. ఆత్మహత్యలకు ఆకలి చావులకు గురవుతున్నారు. అయినా గీత వృత్తిని రక్షించాల్సిందిపోయి రాష్ట్ర ప్రభుత్వం మరింత దూకుడుగా విచ్చలవిడి మద్యం అమ్మకాలకు పూనుకొంటున్నది. వారి జీవనోపాధిని హరించి వేస్తుంది. సముద్ర నదీ తీర ప్రాంతాలలో వివిధ ప్రాజెక్టులు, సెజ్‌లు, పోర్టులు, విద్యుత్, కెమికల్ ప్రాజెక్టులకోసం జరుపుతున్న భూసేకరణ వలన మరియు రోడ్డు వెడల్పు పేరుతో తాడి, ఈత చెట్లను నరికివేయడంతో ఉపాధి దెబ్బతింటున్నది. నూతన ఎక్సైజ్ పోలసీతో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో బెల్టు షాపులను పెంచి కల్లుగీత కార్మికుల పొట్ట కొడుతూ వృత్తిని పూర్తిగా నాశనం చేయడానికి ప్రభుత్వం పూనుకొంది.

రాష్ట్ర ప్రభుత్వం నుండి కల్లుగీత వృత్తిని కాపాడటానికి కార్పొరేషన్ ద్వారా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తామని చెప్పింది. వెనుకబడిన తరగతులలోని (బి.సి) పేదలంద అభివృద్ధికి బి.సి సబ్‌ప్లాన్ 10 వేల కోట్లు రూపాయిలతో ఏర్పాటు చేస్తామన్నారు. కల్లుగీత అభివృద్ధికి రుణ సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకూ బి.సి సబ్‌ప్లానుకి, కల్లుగీత వృత్తికి సంబంధించిన విధి విధానాలు ప్రకటించలేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా చేసిన వాగ్దానాలు, హామీలను విస్మరించింది కానీ, కల్లుగీత పారిశ్రామిక, కార్పొరేషన్‌కు గత 15 సంవత్సరాల నుండి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయింపులే లేవు. భూటకపు వాగ్దానాలతో కల్లుగీత కార్మికులను మోసం చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధి చూపాలి. కల్లుగీత వృత్తి దారులను రక్షించడానికి వృత్తి ఉపాధి గ్యారంటీ చేయడానికి పూనుకోవాలి. వీరి సమస్యల పరిష్కారం కోసం ఆగష్టు 7,8,9 తేదీలలో చేస్తున్న ప్రచార ఆందోళనలోను 14వ తేదీలో జరిగే ధర్నాలో కల్లుగీత కార్మికులు అందరూ మండల, జిల్లా కార్యాలయాలవద్ద జరిగే ధర్నాలలో కల్లుగీత కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని సిపియం విజ్ఞప్తి చేస్తుంది.

**డిమాండ్స్:**

1. గత ప్రభుత్వం ఇచ్చిన జి.ఓలో నెంబరు 767ను రద్దు చేసి నూతన ఎక్సైజ్ (టాడి) పోలసీని ప్రకటించాలి. రాష్ట్రప్రభుత్వం స్పష్టమైన కల్లు విధానాన్ని ప్రకటించాలి.
2. కల్లు గీత వృత్తి సంరక్షణకు సమగ్ర చట్టం చేయాలి.
3. గతంలో కార్పొరేషన్ మున్సిపాలిటీలో రద్దు చేసిన కల్లుగీత సొసైటీలు పున:ప్రారంభించాలి.
4. పి.సి.పి.ఐ.ఆర్. పేరుతో శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకూ సముద్రం తీరప్రాంతాలలో అనేక భారీ పరిశ్రమలు వస్తున్నాయి. వాటిలో ఉపాధి పోతున్న కల్లుగీత కార్మికులకు నష్ట పరిహారం ఇవ్వాలని ఆర్ కార్డులు ఇచ్చి ఉపాధి చూపాలి.

5. నూతన రాజధాని ప్రాంతాలలో నష్టపోతున్న కల్లు గీత కార్మికులకు నష్ట పరిహారం ఆర్. కార్డులు ఇచ్చి ఉపాధి చూపాలి.

7. 350 జీవో ప్రకారం అర్హులైన కల్లుగీత కార్మికులందరికీ వెంటనే ఫించను ఇచ్చి ఫించను రూ. 2 వేలు పెన్షన్ ఇవ్వాలి.
8. గీత కార్మికులందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి.
9. కల్లు గీత వృత్తిలో ప్రమాదానికి మరణించిన వారికి, ప్రమాదంలో శాశ్వత వికలాంగులైన వారికి 5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. గాయపడినవారికి 2లక్షలివ్వాలి.
10. సహజ మరణానికి ఎక్స్‌గ్రేషియో చెల్లించాలి (భవన నిర్మాణ కార్మికులకు వర్తించినట్లు) ఇవ్వాలి.
11. హుదుద్ తుఫాను నష్టపరిహారం ఇవ్వాలి. కిస్తిలు రద్దు చేయాలి చెట్లు కోటా నుండి తుఫాన్‌లో పోయిన చెట్లు తగ్గించాలి.
12. కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘాలకు బ్యాంకు ద్వారా షూరిటీ లేని సబ్సిడీ రుణాలు ఇవ్వాలి.
13. తాటి, ఈత వనసంరక్షణ చర్యలు చేపట్టాలి. చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
14. తాటి, ఈత చెట్లు పెంపకానికి ప్రతి సొసైటీ, టిఎఫ్‌టిలకు 5 నుండి 10 ఎకరాలు భూమిని కేటాయించాలి. 560 జీవో అమలు చేయాలి.
15. వృత్తి దారులకు సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి జనాభా ప్రతిపాదనకు బడ్జెట్లు, నిధులు కేటాయించాలి.
16. తాటి, ఈత, ఖర్జూరం ఉత్పత్తులు ప్రోత్సహించాలని తాటి బెల్లం పరిశ్రమలు జిల్లాలో రెండు, మూడు ఏర్పాటు చేయాలి. ఆర్థిక సహకారం కల్పించాలి.
17. కల్లుగీత కార్మికులకు $2\frac{1}{2}$ లక్షలతో ఇండ్ల నిర్మాణ స్కీం ప్రవేశపెట్టాలి.

**అభివందనములతో...**

తేది : 14.07.2015

**భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)**

**ఆంధ్రప్రదేశ్ కమిటీ**